# చెమ్మచెక్క

**బా**ల్యం జీవితంలోని ఒక తీయని సుందరకాండ!

ఆనాటి స్మృతులు హృదయంలో అపురూప శిల్పాల్లా నిలిచిపోతాయి. ఒక్కొక్కసారి ఆ మనోమర సంఘటనలు కట్టలు తెంచుకున్న కన్నీటి ప్రవాహంలా వచ్చేస్తుంటాయి.

ఆ సంఘటన మంచిదైనా, చెడుదైనా మనిషి జీవించే వరకు నీడలా వెంటాడుతూ ఉంటుంది.

అప్పుడు

నా దినచర్య ఇంట్లో ఒక మూల రహస్యంగా నా స్నేహితురాళ్ళతో బొమ్మల పెళ్ళాట ఆడుకోవటం!

నాన్నగారు సున్నితంగా ఎన్నిసార్లు హెచ్చరించారో!?

అయినా బాల్యం వూరుకుంటుందా? ఆడుకోవాలనే తపన. కోరిక చంపుకునే వయసా అది!

ఒకరం ఆపితే ఆడుకోవడం మానటం అనే ప్రసక్తి లేదాయే!

భయానికి వయసేది? నాన్నగారు కొడతారేమోనని.

ఒక రోజయితే పట్టుబడిపోయా.

చెమ్మ చెక్క - చారడేసి మొగ్గ.

అట్లుపోంగ - ఆరగించంగ.

ముత్యాల చొమ్మ చెక్క - ముగ్గు లేయంగ...

రతనాల చెమ్మ చెక్క - రంగు వేయంగ... అని ఆడుకుంటుంటే నాన్నగారు వచ్చారు.

అప్పుడు నాకెంత భయం వేసిందో నాకిప్పటికీ గుర్తుంది.

స్నేహితురాళ్లు పారిపోయారు.

దోషిలా చేతులు నులుముకుంటూ నాన్నగారి ముందు నిల్చున్నాను. కానీ, నేననుకున్నట్లు నాన్నగారు నన్ను కొట్టలా. పైగా చిర్నవ్వుతో నన్నెత్తుకున్నారు.

"నా బిడ్డ కుందనపుబొమ్మ. తెల్లని గుఱ్ఱం మీద రాజకుమారుడొచ్చి నా అందాల బరిణిని తీసుకెళ్తాడు" అని ముద్దెట్టుకున్నారు.

నాన్నగారి మాటలు నా మనసులో నాటుకుపోయాయి.

"ఎవడా రాజకుమారుడు!? నన్ను. మా నాన్న నుంచి విడదీసి తీసుకెళ్లేది?" అనుకున్నాను.

అప్పటి నుంచీ నా స్నేహితురాళ్ళతో అడిగేదాన్ని "ఎవడే ఆ రాజకుమారుడు? నన్ను మా అమ్మ, నాన్న నుంచీ వేరు చేసేది?" అని.

వాళ్ళు జవాబు చెప్పలేకపోయేవారు. అస్సలూ - జవాబు వాళ్ళకి తెలిస్తేగా? అప్పుడు వాళ్ళు కూడా నాలాగే చిన్నవాళ్ళే కదా!

"రాజకుమారుడొస్తే బాగా కొడ్తాను" అనుకునేదాన్ని ఏకాంతంలో.

బొమ్మల పెళ్లి, చెమ్మ చెక్క ఆటలు ఆడుతూ నేను పెద్దదాన్ని అయిపోయాను.

ఇప్పుడు నేను ఇంట్లో అమ్మ చేసే పనులలో సాయం చేస్తున్నాను. నాన్నగారి ఆఫీసు కాగితాలలో ఆయన చెప్పినట్లు వ్రాస్తూ సహాయం చేస్తున్నాను. దాన్తోబాటు కాలేజి హోమ్ వర్క్ చేసుకుంటున్నాను.

అడపాదడపా ఆ రాజకుమారున్ని గుర్తు చేసుకుంటున్నాను.

ఎందుకో!?

నాన్నగారు మారిపోయారు. మునపటిలా ఆ రాకుమారుని ఊసు ఎత్తడం లేదు.


ఎన్నోసార్లు నాన్నగారిని అడగాలనుకునేదాన్ని. కానీ అడగలేకపోయేదాన్ని.

నాకు తెలీకుండా నాలో సిగ్గు అవహించింది.

అయినా ధైర్యం చేసి నాన్నగారి దగ్గరకు వెళ్ళాను.

"నాన్నా! నేను ఆడుకుంటున్నప్పుడు ఎవరో రాకుమారుడు వచ్చి నన్ను గుఱ్ఱం మీదెక్కించుకుని తీసుకెళ్తాడని చెప్పే వారు. ఇంకా రాడేమిటి? చాలా దూరం లో ఉన్నాడా? అస్సలూ యీ కాలంలో రాకుమారులు ఉన్నారా?" అన్నాను.

నా మాటలు నాన్నగారిని కదిలించినటున్నాయి. ఆయన మొహం వివర్ణమైపోయింది. నా ముఖంలో సూటిగా చూడలేక తలొంచుకున్నారు. కానీ ఆయన కళ్ళల్లో నుంచీ రెండు కన్నీటి బొట్లు రాలినట్లు గమనించాను.



ఆశ్చర్యపోయాను. నా మాటలు ఆయన్ని అంతగా బాధపెట్టేలా ఉంటాయని నేను వూహించుకోలేక పోయాను.

నాదేం తప్పు? లోకం పోకడ తెలీని పిల్లని!!!


నా ప్రశ్నకి జవాబు నాన్నగారు ఇవ్వలేకపోయారు. కాలమే నాకు జవాబిచ్చింది.

అర్థమైంది!!

చిన్నప్పుడు నేను విన్న రాజకుమారుడు మామూలుగా రాడు.

ఆడపిల్లను కదా!! అతగాడు నన్ను

# విరడేసి మొగ్గ



-ఎస్. మోహనహారి

తీసుకెళ్ళాలంటే నాన్నగారు కట్న కానుకల రూపంలో ఏవేవో సమర్పించు కోవాలి.

నన్నింత కాలం పెంచి, పోషించి, విద్యా బుద్ధులు చెప్పించి కుందనపు బొమ్మలా ఉంచినందుకు నాన్నగారే రాకుమారుని తాలూకు వాళ్ళకి ఎన్నెన్నో సమర్పించుకోవాలి.

అంగడిలో ప్రతి వస్తువుని డబ్బు పెట్టి కొంటారు. మట్టి దగ్గరి నుంచి మాణిక్యాల వరకు డబ్బు పెట్టి కొంటారు. కానీ జీవితాంతం సహధర్మచారిణిగా మెలిగే సజీవ మూర్తిని - ఒక మనిషిని - డబ్బుతోటి తీసుకెళ్తారు. తీసుకెళ్ళడానికి డబ్బు తీసుకుంటున్నారు.

ఇదేం న్యాయం?

ఎందుకీ తేడా?

ఎక్కడుందీ లోపం?

ఎవరు చేయించారు యీ తప్పుడు అలవాటు?

పెద్దదాన్ని అయ్యానుగా. నా ఆలోచనలు కూడా మారిపోయాయి.

ఆడపిల్లగా పుట్టినందుకు కన్నవారి ప్రేమానురాగాలు పుష్కలంగా లభించాయి. కానీ ఈ ఆడపుట్టుకే కన్నవాళ్ళకి శాపంలా మారుతుందని నేను ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను.

రాకుమారులు ఎందరో వస్తున్నారు. లొట్టలు వేస్తున్నారు. వెళ్ళిపోతున్నారు.

"అమ్మాయి చూడ చక్కగా ఉంది. లక్ష్మీ దేవిలా కళకళలాడుతోంది." అని వచ్చిన వాళ్ళందరూ మెచ్చుకుంటున్నారు. కాకపోతే వాళ్ళ కోరికలు తీర్చే స్తోమత నాన్నగారికి లేదని వెళ్ళిపోతున్నారు. అదీ నేను గ్రహించాను.

అందరి ఇళ్ళల్లోనూ ఆడపిల్లలుంటారు. ఇలాంటి పరిస్థితి వాళ్ళకి వస్తూనే ఉంటుంది. మరి వాళ్ళకెందుకు మా మీద జాలి వేయడం లేదు.

"ఆడపిల్లని ఇంకెంత కాలం ఇంట్లో పెట్టుకుంటారమ్మా!? మంచి సంబంధం ఖాయం చేసి పెళ్ళి చేసెయ్యండి. ఆలస్యం చేస్తే అమ్మాయి అమ్మమ్మలా కనిపిస్తుంది జాగ్రత్త." అని ఇరుగు పొరుగు వాళ్ళు అమ్మతో చెబుతుంటే ఆ రాత్రి అమ్మ, నాన్నగారి దగ్గర ఏడుస్తుంటే చూశాను.

నాన్నగారు మౌనంగా కన్నీళ్ళు పెట్టుకోవడం కూడా చూశాను.

మనుషులు మారుతున్నారు. మనుషుల దృక్పథాలు మారుతున్నాయి.

ఉన్నతాశయాలు కథలలో, సినిమాలలో కుప్పించి కనకవర్షంలో స్నానం చేస్తున్నారు. నిజ జీవితంలో అవన్నీ ఎండమావులు!!

నేనిప్పుడు చెమ్మచెక్క ఆడుకునే చిన్నపిల్లని కానని నాన్నగారికి తెలియాలి. ధైర్యంగా ఆయనముందుకి వెళ్ళాను.

"నాన్నా! మీరు దిగులు పడవద్దు. నేను పెళ్ళి చేసుకోను. వీలయితే చదువుకుంటాను. లేదా ఎక్కడో ఒక చోట పని చేస్తాను" అన్నాను దృఢంగా.

ఔను. నా మనసుని రాయిలా చేసుకున్నాను. కట్నాలు ఇచ్చి ఒకరికి అర్ధాంగి అవడంకంటే నా నిర్ణయం సబబైంది.

అస్సలూ - ఈ ఆడపిల్లలకి బుద్ధి లేదు. తల్లిదండ్రులు బాధపడుతున్నారు. అప్పులుపాలై గుండెల మీద కుంపటి పెట్టుకుని క్షణం క్షణం అనుక్షణం మనో వేదనతో బ్రతుకుతున్న కన్న వాళ్ళని చూస్తూ ఏ ఆడపిల్ల మారదేమిటీ?

మగాడు లేకుండా ఆడది ఖచ్చితంగా ఉండగలదు!!

ఆడది లేకుండా మగవాడు ఉండడు! ఉండలేడు!!

ఇది పచ్చి నిజం!!!

నిజం తెలిసి కూడా ఆడపిల్లలు మేల్కోవడం లేదు. అందరు ఏకమై కట్నాల గుర్రం మీదెక్కి వచ్చే రాకుమారులను ఈసడించుకుంటే ఏమౌతుంది? పెళ్ళి అవదు అంతే!

ఈ తరం వాళ్ళకి పెళ్ళి కాదు. కానీ ఆ తర్వాత - తర్వాత ముందు తరం యువతుల జీవితాలలో ఇలాంటి సమస్యలుండవని ఎప్పుడు తెలుసుకుంటారీ యీ ఆడపిల్లలు.

రాజకుమారునితో వచ్చే కట్నాల సమస్య ఇవ్వలేని రాకుమారి చేతుల్లోనే ఉంది. అది తెలుసుకోవాలి.

అందుకే -

ప్రతిరోజూ నన్ను ప్రేమ పూరిత నయనాలతో చూసే మనోహర్‌ని నిలదీసి అడిగాను.

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?"

ఔనన్నట్లు తలూపాడు.

"నువ్వు ప్రేమిస్తున్నావు. బాగానే ఉంది. కట్నాలూ - కానుకలు లేకుండా మీ వాళ్ళని ఒప్పించగలవా?"

"ఓస్! అంతేనా? మా వాళ్ళని ఒప్పిస్తాను" అన్నాడు.

అంతే ఆ మరుసటి రోజు నుంచి నన్ను అంత దూరంలో చూసి మొహం తప్పించుకుని వెళ్ళిపోయాడు.

పిరికివాడు!!!

నవ్వుకున్నాను - విరబడి నవ్వుకున్నాను. కళ్ళల్లో కన్నీళ్ళు నిండుకున్నంత వరకు బాగా నవ్వుకున్నాను. నన్ను చూసిన వాళ్ళందరూ నేను పిచ్చిదాన్నయి పోయాననుకున్నారు.

"పిచ్చి ముండల్లారా! పిచ్చిదాన్ని నేను కాను. మీరు. మీరంతా పిచ్చోళ్ళు. కన్నవాళ్ళ రక్తాన్ని పిండి పిప్పి చేసి అత్తగారింట్లో అగచాట్లు పడే నిజమైన



## ఎన్ని పండగలు చూడనుంటిమో!

'మీ నగుమోము.... నా కనులారా' పాట గుర్తుకొస్తుంది కాదూ ఈ చంటిని చూస్తే. జీవితంలో అమితాబ్‌కి ఎదురైనన్ని ఎత్తుపల్లాలు మరో నటుడికి ఎదురవ్వలేదు అంటే అతిశయోక్తి కాదేమో! అమితాబ్ చవిచూసిన స్టార్‌డమ్ ఏనటుడూ చూడలేదు. అలాగే ఫెయిల్యర్సూ... మిజరబుల్ ఫెయిల్యూర్స్ మరేనటుడూ చూడలేదు.

ఇటీవల ఫిలిమ్‌ఫేర్ అవార్డుల ఫంక్షనులో 'ఉత్తమ సహాయనటుడు' అవార్డునిచ్చి సత్కరించారు. అమితాబ్ సన్నగా నవ్వుతూ "నన్నంతా మరిచిపోయారనుకుంటున్న తరుణంలో నేనింకా హాపీగా వున్నాను అని గుర్తుచేసింది కౌన్‌బనేగా కరోడ్‌పతి ప్రోగ్రామ్." అయితే నన్ను గుర్తించి సహాయనటుడుగా తెలియచెప్పింది ఫిలిమ్‌ఫేర్" అంటూ సున్నితంగా చురకేశాడు. జయాబచ్చన్ భర్త కళ్లల్లోకి చూస్తోంది.

**- సాయిరాం**

వెర్రి నా ముండలు మీరేనే!" గట్టిగా అరిచాను.

నా మాటలు చాలా మందిలో తుఫాను చెలరేపాయి.

పోనీ - అమ్మాయిలు గుండెని రాయి చేసుకుని ఒక నిర్ణయానికి వస్తే కన్నవాళ్ళు భయంతో - ఆత్రంతో అదురుతూ - బెదురుతూ ఎదిగొచ్చిన పిల్లని అష్టకష్టాలు పడి అత్తారింటికి పంపించాలని టెన్షన్ ఫీలవరు.

కానీ, దురదృష్టం!!

కన్నవాళ్ళు భయపడినంత కాలం యువతుల మహోన్నతమైన ఉద్యమం ఉస్సూరుమంటుంది.

యువకులు -

ఎంత నికృష్టమైన బ్రతుకు. తన ఇంట్లో పెళ్ళీడు కొచ్చిన చెల్లెల్ని పెట్టుకుని కట్నాల కోసం ఎగబడుతున్నారు.

ఎందుకని ప్రశ్నిస్తే -

"ఏం చేయమంటారు? మేము తీసుకునే కట్నాలతో మా చెల్లెలి పెళ్ళి చేస్తాం" అంటారు.

శహభాష్! నవయువకుల్లారా!క్షమ! మీసమున్న మగధీరుల్లారా! మీరు అజ్ఞానపు చీకట్లో ఉన్నంతవరకు యువతులకు ఇలాంటి దుర్గతి తప్పదు.

సిగ్గు! సిగ్గు!!

మగాడిగా పుట్టి ఆత్మవంచన చేసుకుంటున్నారు. కట్నాలు లేకపోతే మీలో ఏదో లోపం ఉందని భావిస్తారని భ్రమలో పడిపోతున్నారు.పెళ్ళి!!

ఇది ఒక పడతికి సంబంధించిన సమస్యకాదు. యువకుల సమస్యకూడా!

"మగడా! అర్ధనారీశ్వరుడవని పేరొచ్చిందికదయ్యా నీకు. నీ మూడో కన్నుతో చేయూత నివ్వు - కట్నాల పేరుతో అంగడిలోని పశువులా అమ్ముడుపోకు. అహంకారం కొమ్ములతో పొడవకు."

ఇలా ఎన్నిసార్లు నాలో నేను గొణుక్కున్నానో నాకు తెలీదు. కానీ నా వెంట మరో మగాడు పడుతున్న విషయం గమనించాను.

కొన్ని రోజులు గమనించాను - మౌనంగా.

ఇరవై అయిదవ రోజు నిలదీసి అడిగాను.

"పెళ్ళి చేసుకుంటావా?" అన్నాడు డైరెక్ట్‌గా తలూపాడు.

"ఎలాంటి పెళ్ళి?"

"పెద్దల సమక్షంలో"

"మీ వాళ్ళు ఒప్పుకుంటారా?"

"ఒప్పుకుంటారు" అతనిలో నిజాయితీ కనిపిస్తోంది. "కానీ.... సందేహిస్తూ ఆగాడతను.

ప్రశ్నార్థకంగా చూశాను.

"నేను డిగ్రీ పూర్తిచేయలేదు."

"ఫర్వాలేదు."

"ప్రభుత్వ ఉద్యోగం లేదు. ఆటో నడుపుకుంటున్నాను."

"అయితేనేం? ఫర్వాలేదు" అన్నాను.

"నేను కులహీనుడ్ని!"

మౌనం వహించాను. నా ఆశయాలకిది పరీక్షా సమయం. నాన్నగారికి జరిగిన సంగతి చెప్పాను.

"నాన్నా! నా చిన్నతనంలో గుర్రం మీద రాజకుమారుడు వస్తాడని చెప్పేవారు. అతను వచ్చేశాడు, నాన్న. అతను కులహీనుడు కావచ్చు. గుణహీనుడు మాత్రం కాదు. ఔను నాన్నా! కులమతాల పట్టింపులు వద్దు మనకి. అవి మనకి తిండి పెట్టవు" అన్నాను.

నాన్నగారి చేయి నా తల మీద సున్నితంగా పడింది.

"నిరాశ, నిస్పృహలతో యీ నిర్ణయం తీసుకున్నావమ్మా?"

"కాదు - కానేకాదు" అన్నాను నిశ్చలంగా.

వచ్చేసింది. ఆరోజు వచ్చేసింది పెళ్ళిరోజు!!

విజయం సాధించినందుకు నా మనసు ఉప్పొంగిపోతుంది.

యీ పెళ్ళి సమాజం హర్షించదని నాకు తెలుసు.

ఆడిపోసుకుంటారు. ఈసడించుకుంటారు. వెలివేస్తారు ఫర్వాలేదు.

ఆరంభం నాది. నాలాగ ప్రతి అమ్మాయీ గర్వంగా తలెత్తుకుని అత్తారింటికి వెళ్ళే మంచి రోజు తప్పక వస్తుంది.

మనః పూర్వకంగా అమ్మా నాన్నలకి వీడ్కోలు చెబుతూ ముందుకి నడిచాను.